18 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం | 27 ఆగష్టు 2024 | పేజీలు 8

## శ్రీవారి ఆలయ మాఢ వీధులను పరిశీలించిన సీవీఎస్ఓ శ్రీధర్

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోమవారం టిటిడి సివిఎస్వో శ్రీధర్, అధికారులతో కలిసి పరిశీలించారు. సివిఎస్వో భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాహన మండపం, భక్తులు గ్యాలరీలలోనికి వచ్చేందుకు మాడ వీధులలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, గ్యాలరీలలోని ముఖ్యమైన ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈఈలు సుబ్రహ్మణ్యం, సుధాకర్, డిప్యూటీ ఈఓ ఆశాజ్యోతి, ఆర్యోగ శాఖ అధికారి డా. మధుసూదన్ రావు, విజిఓలు సురేంద్ర, రామ్ కుమార్, నంద కిషోర్‌లు పాల్గొన్నారు.





# చెరువుకట్ట పనులను అడ్డుకున్న ఎస్ఐ



- చిల్లకూరు చెరువు పనులు ఆపేసిన పోలీసులు
- వర్క్ ఆర్డర్ ఉన్న ఇసుక బిల్లులు లేవని నిలిపివేత
- పోలీస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వడ్డిపాలెం రైతులు
- రైతుల కడుపు కొట్టొద్దంటున్న స్థానిక ప్రజలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు పంచాయతి లోని ఉన్న చెరువుకట్ట కాలువ పనులను ఎస్ఐ కె.శ్రీకాంత్ అడ్డుకున్నారు. గత కొన్నిసంవత్సరాల నుండి మండలంలోని చిల్లకూరు చెరువు ఆయకట్టు సుమారు 1200 ఎకరాలు. ఈ చెరువు కట్టకు ఎలాంటి గేట్లు లేకపోవడంతో సాగునీరు ప్రవాహం ఎక్కువై సుమారు 1200 ఎకరాలు నీట మునిగిపోయి రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి అయోమయ పరిస్థితిలో ఉన్నారు. చిల్లకూరు చెరువు పక్కనే ఉన్న పెళ్లకూరు రైతులు కొంతమంది ఆక్రమించుకొని చెరువులో ఉన్న నీటిని కట్టలుతెగ్గొట్టి చెరువులోకే వదిలేస్తుండడంతో దిగువున ఉన్న 1200ఎకరాల పంట పొలాలు ప్రతి ఏటా నీట మునుగుతున్నాయి. ఈ విషయమై గత

మిగతా 2లో

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేయండి




**నిధులు వృథా చేయకుండా సద్వినియోగ పరచండి**

**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పి.నారాయణ**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ, తుడా ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రాదాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, ఎక్కడా నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డా.పీ.నారాయణ అధికారులకు సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థ, తుడాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై తుడా సమావేశం మందిరంలో సోమవారం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ ఎన్ మౌర్య తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, చేపట్టనున్న పనులు, నిధులపెండింగ్ తదితర అంశాల పైన, తుడా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై తుడా ఇంచార్జ్ విసి.వెంకట నారాయణ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి నారాయణకు వివరించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. మనం అందరూ కూడా అభివృద్ధి బాట పట్టాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలు నిర్వహించానన్నారు. ఇక నుండి ముఖ్యమైన మున్సిపాలిటీల్లో ప్రత్యక్షంగా పాల్గొని ఏమి జరుగుతోంది. అభివృద్ధి ఎలా చేయాలనే అంశాల పై సమీక్షించనున్నానని అన్నారు. నిధుల కొరత ఉందని అనుభవం ఉన్న ముఖ్యమంత్రి కేంద్రం నుండి నిధులు తెచ్చేందుకు అన్ని ప్రయత్నలు చేస్తున్నారన్నారు. త్వరలోనే నిధులు వస్తాయన్నారు. వచ్చిన నిధులను ప్లాన్ చేసుకుని ప్రాధాన్యతక్రమంలో ప్రజాభివృద్ధి పనులకు వెచ్చించాలన్నారు. మున్సిపాలిటీలోని అన్ని విభాగాల అధికారులు చేయాల్సిన అభివృద్ధి పనులపై ప్లాన్ చేసుకోవాలన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిఆర్ బాండ్ల దుర్వినియోగం జరిగిందన్నారు. నగరంలో ఫుడ్‌కోర్ట్ ఏర్పాటు చేయాలని

మిగతా 2లో

# పారిశ్రామిక నగరం శంఖుస్థాపకు రానున్న పీఎం

**స్థల పరిశీలన చేసిన కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు**



**గూడూరు, మేజర్‌న్యూస్:** కృష్ణపట్నం పోర్టు సిటీ శంఖుఎస్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడి రానున్న నేపధ్యంలో భధ్రతా చర్యలపై ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తమ్మినపట్నం పరిధిలో పరిసరాలను పరిశీలించారు. సెప్టంబర్ మొదటి వారంలో రానున్నట్లు ఉన్నతాదికారుల సమాచారం. అందులో భాగంగాపర్యటనకు అవసరమైన భధ్రతా పరమైన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూడ రానున్నట్లు సమాచారం. తమ్మినపట్నం వద్ద ముగ్గురు ముఖ్యమైన వ్యక్తుల పర్యటన కావడంతో జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారు. తమ్మినపట్నం వద్ద శంఖుస్థాపన అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాటు చేయనున్నట్లు తెల్పింది. దీంతోప్రత్యామ్నాయ స్థలం కూడ పరిశీలించారు. చిల్లకూరు తహసిల్దార్ కార్యాలయం

మిగతా 2లో



## ప్రాధాన్యతక్రమంలో అభివృద్ధి పనులు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

శెట్టిపల్లి భూముల సమస్యను పరిష్కరించాలని, భూగర్భ డ్రైనేజి వ్యవస్థను పునరిద్దరించాలని, ఆటోనగర్ అభివృద్ధి చేయాలని, నగరంలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తుడా ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని విచారణ చేపట్టాలని కోరారు. పార్కుల నిర్వహణ పెంచాలని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. నిధుల దుర్వినియోగం పై విచారణకు ఆదేశించామని, అభివృద్ధి పనులకు నిధులు ఇస్తామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ, తుడా అధికారులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక నగరం శంఖుస్థాపకు రానున్న పీఎం

(మొదటిపేజీ తరువాయి)

సమీపంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ ప్రదేశం కూడ పరిశీలించారు. ఇక్కడ నుంచే వర్చువల్‌గా క్రిస్ సిటీకి శంఖుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెల్సింది. అయితే ప్రధానమంత్రి భద్రతా వ్యవహారాలు పరిశీలించే ఉన్నతాధికారులు నిర్ణయం మేరకు స్థలం ఎంపిక ఉంటుందని తెల్సింది. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమాచారం. జిల్లా ఉన్నతాధికారుల వెంట ఆర్డీఓ కిరణ్‌కుమార్, తహసిల్దార్ శ్రీనివాసులు, డిఎస్‌పి వివి రమణ్‌కుమార్, సిఐ కిషోర్‌కుమార్, ఎస్‌ఐ సురేష్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో మదర్ థేరిస్సా జయంతి




**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం సంఘ సేవకురాలు మదర్ థేరిస్సా జయంతి కార్యక్రమం నిర్వహించారు. మదర్ థేరిస్సా చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.విజయ్ కుమార్, ఉపాధ్యాయులు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పేస్ క్విజ్‌లో లోకో పైలట్ మణి ప్రతిభ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** నేషనల్ స్పేస్ డే క్విజ్‌లో తొట్టంబేడు మండలం పూడి గిరిజన కాలనీకి చెందిన కంపా మణి ప్రతిభ చూపారు. నేషనల్ వాటర్ అకాడమీ, సెంట్రల్ వాటర్ కమిషన్ సంయుక్తంగా నిర్వహించిన ఆన్లైన్ నేషనల్ స్పేస్ డే క్విజ్ లో లోకో పైలట్ గా పనిచేస్తున్న కంపా మణి తృతీయ స్థానం సాధించి సర్టిఫికెట్ తో పాటు 50 వేలు పారితోషక నగదును పొందారు. ఆయనకు పలువురు ప్రశంసలు, అభినందనలు తెలియజేశారు.

## హెచ్‌ఐవిపై అవగాహన సదస్సు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** హెచ్‌ఐవి పట్ల అందరు అవగాహన కలిగి ఉండాలని మీకు తెలుసా అనే కార్యక్రమానికి శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఐవి అన్నిది అధికంగ వ్యాప్తి చెంది అవకాశం కలదని, హెచ్‌ఐవి సోకిన వ్యక్తికి వాడిన సిరంజులు ద్వారా, రక్తం ద్వారం వ్యాపించే అవకాశముందని అలాగే అసురక్షిత లైంగిక సంబందాల వల్ల హెచ్‌ఐవి, ఎస్టిఐ లాంటి వ్యాధుల బారిన పడతారని తెలిపారు. ఇలాంటి వ్యాధులు బారి న పడకుండా ఉండడానికి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మరియు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రసాద్, సిహెచ్‌ఓ లతీఫ్ ఖాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, కోర్ ఎన్జీవో ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.




## చెరువుకట్ట పనులను అడ్డుకున్న ఎస్‌ఐ

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ ప్రభుత్వంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిగా అధికారులు సానుకూలంగా స్పందించి పనులు మంజూరు చేశారు. జిల్లాస్థాయి అధికారుల నుంచి వర్క్ ఆర్డర్లతో పనులు జరుగుతుంటే స్థానిక పోలీసులు మాత్రం ఇసుకకు ఎలాంటి బిల్లులు లేవని చెరువు కట్ట పనులకు ఆ ఇసుకను వాడదానికి వీలు లేదని స్థానిక ఎస్సై శ్రీకాంత్ అడ్డుకున్నారు. దీంతో సమాచారం అందుకున్న రైతులు హుటా హుటిన చెరువు కట్ట దగ్గరకు వచ్చి పెద్ద ఎత్తున వాగ్వాదం చేశారు. ఏ శాఖ అడ్డుకోని పనులను ఒక్క పోలీసు శాఖ మాత్రం ఎందుకు అడ్డుకుంటుందని రైతులు ప్రశ్నించారు. ఈ చెరువు కట్ట పనులు ద్వారా ఎంతోమంది రైతులు భవిష్యత్తులో బాగుపడుతారని ప్రతి ఏటా సాగు చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అలాంటి రైతుల కడుపులను ఎందుకు కొడుతున్నారని రైతులు మండిపడ్డారు.గతంలో చెరువు కట్ట పనులు లేనప్పుడు సాగునీరు పంట పొలాల మీద పడకుండ ఆపేందుకు తీవ్ర కష్టాలు పడ్డామని సిమెంట్ గోతాలతో మట్టిని సాగునీటికి అడ్డంగా వేసి పంట పొలాలను రక్షించేందుకు ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి ఎలాంటి నకిలీ పత్రాలు లేకుండా సరైన వర్క్ ఆర్డర్‌లతో జరుగు తున్న పనులను పోలీస్ అధికారులు అడ్డు లేకుండా పనులు జరిగే విధంగా జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.



By Regd. Post with Ack Due.

GOVERNMENT OF ANDHRA PRADESH
WATER RESOURCES DEPARTMENT

From
Sri P.Krishna Mohan B.E,
Superintending Engineer,
Irrigation Circle, Nellore.

To
M/s Sri Ayyappah Constructions,
Anepudi (V&P),
Doravari Satram (M),
Tirupati District, A.P.

Lr. No. SE/IC/NLR/DB/JTO -1/ Dt: .08.2024.

Gentleman,

Sub:- FDR 12/2023 - Temporary Restoration to the Chillakur big tank in Vaddipalem(V) in Pellakur Mandal of Tirupathi District. - Tender acceptance - Regarding.

Ref:- This office Tender Notice NO. 02/2024-25, Dt.26.07.2024.

***

Your tender for the above work is accepted for **Rs. 38,04,974/-** (Rupees Thirty Eight Lakhs Four Thousand Nine hundred and seventy four Only) which is (-) 22.23 % Less than the ECV of Rs.48,92,599/-.

Hence, you are requested to attend this office with the following documents **on or before 29.08.2024** for concluding Agreement.

1. Non Judicial Stamp Paper worth of 100/-
2. **EMD 2.5% of Rs.1,07,000/-** (Rupees One Lakh Seven Thousand Only) in the shape of Challan through online.
3. "e" Procurement corpus fund through Online Payment for **Rs.1,95[illegible]/-**.
4. Attested copies of all up loaded original documents to be furnished.
5. Attested copied of certificates of Technical Agent appointment Letter to Technical Agents by the Contractor willingness Letter from the Technical Agents etc.,

Failure to attend with the above documents on or before said date your tender will be cancelled duly suspending your business for Tendering for a period of 3 years and as per rules in Vogue.

Yours faithfully,

Superintending Engineer,
Irrigation Circle, Nellore.

## పాణ్యాం శ్రీనివాస శర్మకు డాక్టరేట్ ప్రధానం

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండలం మొగిలి గ్రామానికి చెందిన జాతకరత్న పాణ్యాం శ్రీనివాస శర్మకు పురోహితం ఆచార పద్ధతి కార్యక్రమం నిర్వాహణ పురోహితం సంస్కృతి సంప్రదాయ విధి విధానాలు పాటించడం విషయ పరిజ్ఞానం సేకరణ గురించి వివరించి నందుకు నీతి అయోగ్ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారత్ వర్చువల్ యూనివర్సిటీ వారి ద్వారా నాకూ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.



## ఘనంగా గోకులాష్టమి వేడుకలు

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గోకులాష్టమి సందర్భంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి ,తోమాల, కొలువు ,అర్చన, మొదటి గంట, సర్వదర్శనం, ఉత్సవర్లకు పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన స్నపన తిరుమంజను నిర్వహించారు. శుద్ధి రెండవ గంట సర్వదర్శనం, సాయంత్రం ఆలయ వద్ద శుద్ధి, ఆస్థానం, సర్వదర్శనం, బొబ్బిలి సంస్థానానికి చెందిన వి ఏ కే రంగారావు వారి వారసులు మహేష్ కుమార్ వారిచే ఆలయం వద్ద నృత్య నివేదన కార్వేటి నగరం రాజుల సంస్థాన కాలంనాటి సుప్రసిద్ధ కవి వాగ్గేయకారులు సారంగపాణి ప్రముఖ పదకవిత పితామహుడు అన్నమాచార్య పదములకు జావళి నిత్య నివేదన ప్రదర్శించారు, అతనికి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద చిన్నారులు కృష్ణుని వేషధారణలో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద శుద్ధి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయానికి చిత్తూరు ఏఆర్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు దంపతులు ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్థసారథి, సూపర్డెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ కుమార్, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### శ్రీకృష్ణుని పుష్ప యాగం

### శ్రీకాళహస్తి నియోజకవర్గం యాదవ సంఘం నేత చెంచురత్నం యాదవ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీకృష్ణ మందిరాలులో తెల్లవారు జాము నుంచే భక్తులు శ్రీకృష్ణ భగవాన్‌ని దర్శించుకుంటూ మొక్కులు చెల్లించుకుంటు న్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం యాదవులంతా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు, శ్రీకృష్ణ భగవాన్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి కోలాటాలు, మంగళ వాయిద్యాలు, మేళతాళాల మధ్య గ్రామోత్సవంగా తీసుకొని రాగా భక్తులు నైనానందకరంగా స్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం యాదవులంతా నేడు కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకుంటు న్నామని, సాయంత్రం స్వామికి పుష్పయాగం నిర్వహింపబడుతుందని పట్టణం ప్రజలంద రూ ఈ పుష్ప యాగంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## యెక్సలెంట్ ఫార్మా సైన్స్ కంపెనీ పేరిట మోసపూరిత ఉద్యోగ ప్రకటనలు

### మోసగాళ్ళ వలలో పడకుండా జాగ్రత్త వహించాలని కంపెనీ యాజమాన్యం సూచన

**శ్రీసిటీ /తడ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీలోని ప్రముఖ ఫార్ములేషన్స్ పరిశ్రమ 'యెక్సలెంట్ ఫార్మా సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్' పేరిట, కొందరు మోసపూరిత ఉద్యోగ ప్రకటనలను ఇస్తూ నకిలీ వెబ్ సైట్, ఈ మెయిల్‌ను ఉపయోగిస్తున్నారని, అటువంటి ప్రకటనలను నమ్మ వద్దంటూ, ఆ కంపెనీ హెచ్‌ఆర్, అడ్మినిస్ట్రేషన్ సీనియర్ మేనేజర్ కె.విజయ భాస్కర్ రెడ్డి కోరారు. axxelentpharma.com, hr@axxelentpharma.com పేరుతో ఒక నకిలీ వెబ్ సైట్, ఈమెయిల్ ఐడిలను ఉపయోగిస్తూ, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మోసగాళ్ల వలలో పడి ఎవరూ నష్టపోవద్దని హెచ్చరిస్తూ పైన పేర్కొన్న వెబ్‌సైట్, ఈ మెయిల్ ఐడీలతో తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, తమ కంపెనీ తరపున మోసగాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విజయభాస్కర్ రెడ్డి ప్రకటించారు. ఈ మోసపూరిత ప్రకటనలతో ఎవరైనా నష్టపోయి ఉంటే, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. తమ అధికారిక వెబ్‌సైట్, ఈ మెయిల్ ఐడీలు axxelent.com, hr.a1@axxelent.comగా ఆయన తెలిపారు.



## మంద కృష్ణను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ విజయవంతంగా సాధించి విజయ సారధిగా నిలిచిన అణగారిన కులాల ఆశాజ్యోతి మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగను కుప్పం ఎమ్మార్పీఎస్ నేతలు ఎంపీ.ప్రకాష్‌లు హైదరాబాద్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

## చిన్ని కృష్ణుడు వేషదారణలో దీక్షిత్ రాయల్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణాష్టమి జన్మ దినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. భక్తులు ఉదయం లేవగానే తలస్నానాలు ఆచరించి కొత్త బట్టలు ధరించి, ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్న పిల్లలకు శ్రీకృష్ణుడి వేషంవేసి పలువురిని ఆకర్షింపచేశారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చవటకుంట మహాభారతం ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని చిన్ని కృష్ణుడు అవతారంలో దీక్షిత్ రాయల్ కనబడడం పలువురిని ఆకర్షించింది.

## చెంగాళ్ళమ్మ ఆలయ చైర్మెన్‌గా దువ్వూరు శారద!

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా 'సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలోని కాళంగి నది తీరాన వెలసి ఉన్న ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్న చెంగాళ్ళమ్మపరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మెన్‌గా ప్రముఖ పారిశ్రామికవేత్త దువ్వూరు బాల చంద్రారెడ్డి సతీమణి దువ్వూరు శారదమ్మ ఎన్నిక అయినట్లు తెలుస్తోంది. ఇంతకు మునుపు రెండు సార్లు అంటే ఐదు సంవత్సరాలు గత ప్రభుత్వం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆలయ చైర్మన్‌గా దువ్వూరు బాలచంద్రారెడ్డి ఉంటూ ఆలయ అభివృద్ధికి సహకరించి 20ఎకరాలు పైనా సేకరిం చిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా గతంలో ఉన్న చైర్మెన్‌గా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. అయితే ప్రభుత్వం మారినప్పటికి పదవి మాత్రం ఆయన సతీమణికి వస్తుందన్న విషయం ఇటు అధికార పార్టీ, అటు ప్రతిపక్ష పార్టీ నాయుకులకు మాత్రం మింగుడు పడటం లేదు. ఇటీవల తెలుగు దేశం పార్టీ నాయకులు న్యాయవ్యాధి తిరుమూరు సుధాకర్ రెడ్డి ఆకుతోట రమేష్ పేర్లు వినిపించాయి కాని అనూహ్యంగ వెలుగులోకి దువ్వూరు శారద పేరు తెరపైకి రావడంతో సూళ్లూరు పేట పట్టణంలో జోష్ కనిపిస్తుంది.



## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి సంబరాలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలోని యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో భాగంగా స్థానిక షార్ బస్టాండ్ సెంటర్లో ప్రత్యేక మండపం ఏర్పాటు చేసి అందులో శ్రీకృష్ణుని విగ్రహాన్ని కొలువుతీర్చి ప్రత్యేక పుష్పాలంకారణాలు చేసి పూజలు చేశారు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు శ్రీ కృష్ణుని దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు, సూళ్లూరుపేట యాదవ సంక్షేమ సంఘం కమిటీ కి చెందిన అధ్యక్షులు మొలకల రమణయ్య మరియు జెట్టి వేణు యాదవ్, బొజ్జ సుధాకర్ యాదవ్,, వెంపల్ల హరికృష్ణ, మొద్దు. ప్రసాద్, తుమ్మగుంట మోహన్, గురకల వజ్రమని, అలాగే తిరుమల రావు,పెద్దపాపు శివరామకృష్ణ, శివయ్య, మహేష్, బట్టా సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరుల ఆధ్వర్యంలో ఈ సంబరాలను నిర్వహించారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

## శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ శ్రీకృష్ణుని ఆశీస్సులతో తిరుపతి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు చెప్పారు. అలాగే ఇందిరా మైదానంలో శ్రీకృష్ణ జన్మాష్టమి యువత ఏర్పాటు చేసిన ద్వారక మధుర ఆలయ నమూనా రూపంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ఆలయాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సతీసమేతంగా సందర్శించి దర్శనం చేసుకున్నారు. అన్నా రామచంద్రయ్య, అన్నా అనితలు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి, అన్నా సంధ్యా యాదవ్, బడి సుధా యాదవ్, ఆనంద్ యాదవ్, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, బాబ్జీ, నెలవాయి మురళీ, మునస్వామీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కృష్ణం రెడ్డి పల్లి వద్ద వెలిసి ఉండు శ్రీకృష్ణ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది స్వామివారికి నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో టిడిపి పార్టీకి చెందిన నాయకులను నన్ను రానివ్వకుండా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీసుల వలయం ఏర్పాటు చేసి అడ్డుకోవడం జరిగిందన్నారు కానీ మేమైతే స్వామివారిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకోవాలని స్వాగతం పలుకుతున్నామన్నారు వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు అధికం కావడంతో సామాన్య ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి పార్టీలకు అధికారం కట్ట పెట్టడం జరిగిం దన్నారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డోలమేలాలతో ప్రత్యేక చెక్కభజనతో నృత్యం తోస్వామివారిని పట్టణ వీధులలో ఊరేగింపు చేయడం జరిగింది అనేక మంది పిల్లలు శ్రీకృష్ణుని వేష ధారణతో అలరించడం జరిగింది అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ అధ్యక్షులు విరుపాక్షి టిడిపి నాయకులు శ్రీకాంత్ సివి రెడ్డి పోలీస్ గిరి సయ్యద్ సుహేల్ భాష సద్దాం హుస్సేన్ సుబ్రమణ్యం రాజు ఎల్వి పాల్గొన్నారు. రమణ వెంకట ముని యాదవ్ సమీపతి యాదవ్ రమణ యాదవ్ రెడ్డి శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మాంబట్టు గ్రామంలో ఉన్న రామాలయంలో టిడిపి నాయకుడు మోహన్‌రావు ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులు విచ్చేశారు. వీరికి మాంబట్టు గ్రామ పంచాయతీలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఉన్న రామాలయంలో, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వీరికి వేదపండితులు పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేనాటి రాజారెడ్డి, కామిరెడ్డి మురళి రెడ్డి, వేనాటి జనార్దన్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రకృతి వ్యవసాయంపై శ్రీలంక రైతుల అధ్యయనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం, శీగలపల్లి గ్రామంలో జి.క్రిష్ణమూర్తి అనే రైతు పొలంలో సమీకృత వ్యవసాయం ఏటీఎం, ఏ గ్రేడ్ పద్ధతులలో కూరగాయల సాగు వేరుశెనగలు యూనివర్సల్ మోడల్, ఎన్‌పీఎం షాప్ పద్ధతులు చూడడం జరిగింది. ఎస్‌హెచ్‌జి మహిళ సంఘ సభ్యులతో ప్రకృతి వ్యవసాయం గురించి శ్రీలంక దేశస్తులు అడిగి తెలుసుకోవడం జరిగింది. మన జిల్లాలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయంపై వారు చాలా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు, సీనియర్ తమటిక్ లీడ్ చంద్రశేఖర్, సురేంద్ర ఎస్‌పిఎం, శ్రీనివాసులు డాక్టర్ పుష్ప, యశ్వంత్, రాజేష్, గురు, ప్రసాద్, నాంచారమ్మ, కల్పన, మండలంలోని క్యాడర్లుపాల్ మెంటార్లు, మహిళ సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.






# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నారాయణ



**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో సతీసమేతంగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకొన్నారు. దర్శన అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్ధారసాధాలు అందచేసారు. ఆలయం వెలుపల ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలు అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు సూచనలతో రాష్ట్రం ఆర్థిక స్థితిని మెరుగు పరిచే విధంగా మంత్రులంతా కృషి చేస్తున్నామన్నారు. అనేక పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుంటున్నామని%ా% తద్వారానే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. పేదల ఆకలి తీర్చే విధంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే 100 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ఆయన సెప్టెంబర్ 13వ తేదీ మరో 75 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఆద్వర్యంలో రాష్ట్రం అన్నివిధాలా ముందుకు వెళ్తుందని ఆశిస్తున్నామన్నారు.

# తిరుపతి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

## : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి మేజర్‌న్యూస్ :** కేంద్ర నిధుల కేటాయింపులో తిరుపతికి ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. మున్సిపల్, తుడా పై అధికారుల సమీక్షకు తుడా కార్యాలయంకు చేరిన మంత్రి నారాయణకు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమీక్షలో మంత్రితో పాటు ఎమ్మెల్యే ఆరణి పాల్గొన్నారు. అమృత్ 2.%ా% లో తిరుపతి కార్పోరేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రిని కోరారు. అలాగే స్మార్ట్ సిటీ పనుల పూర్తికి రాష్ట్ర వాటా 209కోట్ల రూపాయలను విడుదల చేయించాలని, కార్పొరేషన్ లో నిధులు లేకపోవడంతో పాట్ హెూల్స్, వాటర్ పైప్ లైన్స్, డ్రైనేజీ లైన్స్ వేసే పరిస్థితి లేదని వివరించారు. టిటిడికి చెందిన పలు సంస్థలు తిరుపతిలో ఉన్నందున టీటీడీ, కార్పొరేషన్ సమన్వయంతో కొత్త ప్రాజెక్ట్స్ చేపట్టేలా చూడాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు కారణంగా స్థలం కోల్పోయిన నిజమైన బాధితులకు టిడిఆర్ బాండ్లు అందించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ నెలన్నరలోపల పరిష్కరిస్తామని చెప్పారు. కాగా శెట్టిపల్లి గ్రామాన్ని కార్పొరేషన్ కలిపారని అయితే రీ అలైన్మెంట్ చేసి మిగులు భూమిని ఐటి హబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే ఆటోనగర్ విస్తరణకు భూ సేకరణ చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. కాగా 30ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన అండర్ డ్రైనేజీ వ్యవస్థ ను భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త యుడిఎస్ ఏర్పాటుకి సహకరించాలని ఆయన కోరారు. భక్తుల రద్దీ దృష్ట్యా బస్టాండ్ సమీపంలో ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకే ప్రాంతంలో మూడు అన్నా క్యాంటీన్ లు ఉన్నాయమని వీటిని పేదలు ఎక్కువుగా ఉన్న ప్రాంతాలకు మార్చాలని కోరారు. ఎమ్మెల్యే వినతులపై మంత్రి నారాయణ స్పందిస్తూ నిధుల లేమి కారణంగా దశల వారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సద్భావనకు సంకేతంగానూ, ప్రపంచ మధ్యవర్తిగా భారత్

- ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఉక్రెయిన్‌లో ప్రధాని మోదీ పర్యటన
- ఆచరణాత్మక విదేశాంగ విధానానికి ప్రతిబింబంగా భారతావని
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** సద్భావనకు సంకేతంగానూ, ప్రపంచ మధ్యవర్తిగా భారత్ ఖ్యాతి గడించడం సగర్వంగా ఉందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆచరణాత్మక విదేశాంగ విధానానికి ప్రతిబింబంగా భారతదేశం నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారాయన. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటన ప్రపంచ దృష్టిని ఆకర్షించడంతో పాటు, దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిందన్నారు. ఉక్రెయిన్‌లో ప్రధాని మోదీ పర్యటించి, ప్రపంచ శాంతికి బాటలు వేయడం పై చిత్తూరు ఎంపీ సోమవారం ఢిల్లీలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్లిష్ట భౌగోళిక రాజకీయ ప్రకృతి దృశ్యాన్ని ఆవిష్కరించిన నేపథ్యంలో ప్రపంచ శాంతి కోసం భారతదేశం తనను తాను ప్రధాన మధ్యవర్తిగాను, న్యాయవాదిగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించిందన్నారు. గత కొన్ని ఏళ్లుగా భారతదేశం కొనసాగిస్తున్న, దౌత్య ప్రయత్నాలు, ప్రపంచ దృష్టిని ఆకర్షించడంతో పాటు, ఉక్రెయిన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చారిత్రాత్మక పర్యటన, ప్రపంచ వేదిక పై దేశానికి పెరుగుతున్న ఆదరణ ఎనలేనిదన్నారు. . 1991లో సోవియట్ యూనియన్ నుండి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఒక భారత ప్రధాని ఉక్రెయిన్‌లో అడుగు పెట్టడం ఇదే మొదటిసారని చెప్పిన దగ్గుమళ్ళ ప్రసాదరావు .. ది న్యూయార్క్ టైమ్స్ నుండి లే మోండే వరకు ప్రపంచ మీడియా ఈ ముఖ్యమైన సంఘటనను కొనియాడిందని తెలిపారు. భారతదేశం సూక్ష్మ విధానాన్ని హైలైట్ చేసిందని చెప్పారు. అంతర్జాతీయ సంబంధాలు, ముఖ్యంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య. పెరుగుతున్న ప్రపంచ శక్తిగా, భారతదేశం దౌత్య విన్యాసాలు శాంతి, స్థిరత్వానికి నిబద్ధతతో వ్యూహాత్మక ప్రయోజనాలను సమతుల్యం చేయాలనే, దాని ఆకాంక్షను ప్రతిబింబిస్తాయన్నారు. అంతర్జాతీయ సంఘర్షణలలో మధ్యవర్తిగా దాని అభివృద్ధి చెందుతున్న పాత్రను నొక్కిచెప్పాయన్నారు. రష్యా , ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న వివాదం ప్రపంచవ్యాప్తంగా దేశాల దృష్టిని ఆకర్షించడంతో ఉక్రెయిన్ పర్యటన అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రత్యేకించి కీలకమైన చర్చకు దారి తీసిందన్నారు. పోరాడుతున్న రెండు దేశాలతో తన దేశ సంబంధాలను మోదీ జాగ్రత్తగా సమతుల్యం చేశారని వివరించారు. రష్యా , ఉక్రెయిన్ రెండింటితోనూ శాంతి చర్చల కోసం వాదిస్తూ సుహృద్భావ సంబంధాలను కొనసాగించే భారతదేశం, వ్యూహాత్మక బ్యాలెన్సింగ్ చర్యను నొక్కి చెబుతోందన్నారు. మొదటి నుంచి భారతదేశం శాంతి పై కేంద్రీకృతమై ఉందని ప్రధాని మోడీ నొక్కిచెప్పారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశం సమతుల్య విధానం అంతర్జాతీయంగా ప్రశంసలతో పాటు, విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. భారతదేశ దౌత్య ప్రయత్నాలు ప్రపంచ వేదికపై దాని విలువలను ప్రదర్శించే లక్ష్యంతో కూడా ఉన్నాయన్నారు. శాంతి , సంభాషణలకు తన నిబద్ధతను నొక్కి చెప్పడం ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలలో నైతిక నాయకుడిగా తనను తాను నిలబెట్టుకుంటుందని ఆయన తెలియజేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమిలో

# భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోనే తిరుపతి నగరంలో చాలా పెద్ద శ్రీకృష్ణ దేవాలయం ఉన్నది. శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నవి. వీటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ తిరుపతి ఇస్కాన్ టెంపుల్ ను సందర్శించి, శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సాధారణంగానే తిరుపతికి వేలాది మంది యాత్రికులు, వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈ రెండు రోజులు మాత్రం ఇస్కాన్ రోడ్డులో భక్తుల రద్దీ కారణంగా సాధారణ ప్రజలకు, తిరుమలకు వెళ్లే యాత్రికులకు అనుమతి లేదు. ప్రత్యామ్నాయ మార్గాలను తెలుపుతూ ఇదివరకే రోడ్డు మ్యాప్ ను ప్రజాహితార్థం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశామన్నారు. ఇస్కాన్ గుడికి వచ్చే దారులన్నింటిలో కేవలం ఇస్కాన్ టెంపుల్ కు వచ్చే భక్తులను మాత్రమే అనుమతి ఉంటుందీ.. కావున మిగతా యాత్రికులు, స్థానిక ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపుతూ డైవర్సెన్ సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, పటిష్టమైన బందోబస్తు నడుమ భక్తులకు సులభతరంగా స్వామీ వారి దర్శన భాగ్యం కలిగే విధంగా ఆలయ అధికారులు సిబ్బందితో కలిసి ఏర్పటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు తిరుపతి డిఎస్పి వెంకటనారాయణ, అలిపిరి సీఐ రామకిషోర్, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కలతో హడలెత్తుతున్న ప్రజలు

# నిద్రావస్థలో అధికారులు!

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంకావడంతో ప్రజలు హడలిపోతున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి,బస్టాండ్, బజారు వీధి,గాంధీ వీధి,హైస్కూల్ వీధి ,సంతగేటు,బత్తలాపురం రోడ్డు,గోసల కురప్పల్లి,నాయునివారి పాళ్యం ప్రాంతాలలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ద్విచక్రవాహనాలు, పాదాచారులు వచ్చి పోయే సమయంలో కుక్కలు వెంటపడటం, కరవడంతో ప్రజలు ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలను సైతం వీధి కుక్కలు కరుస్తుండంతో ఏ నిమిషానికి ఏం జరుగుతుంతోనన్న భయం పట్టణ ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి,ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకుని , వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# బస్సు సర్వీస్ బస్సును పొడిగించాలని వినతి



**కుప్పం,మేజర్ న్యూస్ :** కుప్పం నుంచి అమరావతి కాలనీ బస్సు సర్వీసును పొడిగించాలని ఆర్టీసీ డీఎంకు టీడీపీ నాయకులు డా.వెంకటేష్,ఇ.ఆర్ .బి బాలాజీ,గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. హాకింగ్ స్కూల్, పరమసముద్రం గురుకుల పాఠశాల, వరమనూరు, గట్టప్పనాయనపల్లి మీదుగా ఉర్లఓబనపల్లి వరకు పొడింగిచాలని కోరినట్లు తెలిపారు. ఆర్టీసీ డీ.ఎం సానుకూలంగా స్పందించారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డా.వెంకటేష్, ఈఆర్బీ బాలాజీ, స్థానికులు పాల్గొన్నారు.



## టీడీపీలో ఎవరైనా చట్ట వ్యతిరేక

## కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

- పార్టీ నాయకుల పేర్లు చెప్పి, దంధాలకు పాల్పడితే చొక్కా పట్టుకొని నిలదీయండి
- కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆద్వర్యంలోపత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు భాధ్యతలు చేపట్టిన తరువాత కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతోంది అన్నారు.కుప్పం నియోజకవర్గంలో డొమస్టిక్ ఏయిర్పోర్ట్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశించారన్నారు.కుప్పం మునిసిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్ మునిసిపాలిటీ చేయడమే లక్ష్యం అన్నారు.రెవెన్యూ సమస్యల పైనే అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని..గత 5 ఏళ్లలో అవినీతికి పాల్పడిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. అన్నారు.తెలుగుదేశం పార్టీలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకుల పేర్లు చెప్పి, ఎదైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకుల పేర్లు చెప్పి, దంధాలకు పాల్పడితే చొక్కా పట్టుకొని నిలదీయండి అని పేర్కొన్నారు.ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా సీఎం చంద్రబాబు గారు ఒప్పుకునే ప్రసక్తి లేదన్నారు.కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.50 వేల కోట్లతో శ్రీకాళహస్తి ప్రాంతంలో పరిశ్రమలు

- టీడీపీ ఎక్స్ ఆఫీస్కో పొలిట్ బ్యూరో మెంబర్ గురజాల మాల్యాద్రి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు 67వజన్మదినం సందర్భంలో ఎంజీఎం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన 25వ రక్తదాన శిబిరం. గర్భస్థ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఎక్స్ ఆఫీస్కో పొలిట్ బ్యూరో మెంబర్, చైర్మన్ చీఫ్ మినిస్టర్ ఆఫీస్ నాలెడ్జ్ సెల్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మరియు గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు క్లాస్ మేట్ అయిన గురజాల మాల్యాద్రి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తరపున శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడుకి 67వ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేసిన గురజాల మాల్యాద్రి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ నా క్లాస్ మేట్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు 67వ జన్మదినం వేడుకలో పాల్గొనడం పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేను గుడ్లూరు మల్లికార్జున నాయుడు





తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో చదువుకున్నామని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తరఫున ప్రకటన చేస్తున్న విషయం ఏమిటంటే శ్రీకాళహస్తి ప్రాంతంలో 50 వేల కోట్ల రూపాయలతో పారిశ్రామికరణకు ఆమోదించడం జరిగిందని తెలియజేశారు. జన్మభూమికి సేవ చేస్తున్నందుకు గుడ్లూరు మల్లికార్జున నాయుడుని గురజాల మాల్యాద్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గుడ్లూరు మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ తమ కుమారుడు గుడ్లూరు మయూర్, కోడలు ఐశ్వర్య లక్ష్మి ఎంతో శ్రమించి ఎంజీఎం గ్రూప్ సంస్థలను నడుపుతున్నారని ఎంజీఎం అందరిదీ అని మేము అందరి వారిగానే గుర్తింపు పొందామని శ్రీకాళహస్తి ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా సేవా కార్యక్రమాలు చేస్తూ త్వరలో శ్రీకాళహస్తిలో సీబీఎస్ఈ స్కూల్ ని ప్రారంభిస్తామని ప్రస్తుతం ఎంజీఎం గ్రూప్ 500 మంది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో 1000 కుటుంబాలకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. రక్తదాన శిబిరాలు గత 20 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామని ఇప్పటివరకు 25 సార్లు ఎంజీఎం సంస్థలు తరఫున రక్తదాన శిబిరమును నిర్వహించామని తెలిపారు. ఈరోజు 100 మందికి పైన యువతి, యువకులు రక్తదానం చేయడం జరిగిందని వారికి ఎంజీఎం కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, లింగం నాయుడు పల్లి మాజీ సర్పంచ్ గుడ్లూరు చెంచు రామానాయుడు (94) డాక్టర్ వివేక్. ఎంజీఎం గ్రూప్ సిబ్బంది పాల్గొన్నారు.

# 112 సంవత్సరాల శతకవృద్ధుడు శివ శంకరయ్య

**పలమనేరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలం బనకం దొడ్డికి చెందిన జంగం లింగయ్య కుమారుడు శివ శంకరయ్య1913 జూలై 7న జన్మించినాడు. పుంగనూరులో అమెరికన్ ఆర్కాట్ మిషన్ స్కూల్లో నాలుగు వరకు బసవ రాజా హైస్కూల్లో ఎస్ ఎస్ ఎల్ సి దాకా చదువుకున్నారు. 1934 లో చిత్తూరుకు వచ్చిన గాంధీని చూసేందుకు వెళ్లినప్పటికీ ఆయన వయసు 21 ఏళ్లు గాంధీ ఉపన్యాసానికి ఆకర్షితుడై అక్కడే సోల్జర్ అసోసియేషన్ లో పేరు నమోదు చేసుకుని 150 మంది యువకుల బృందంలో చేరారు. గాంధీ వెంట గుంటూరు, హైదరాబాదు, అహ్మదాబాద్, మీదుగా ఢిల్లీ దాకా రైల్లో వెళ్లారు. స్వాతంత్ర్యం వచ్చేదాకా దేశమంతా తిరిగి స్వాతంత్ర్య పోరాటానికి ప్రజలను సమయత్తం చేశారు. చాలాసార్లు అరెస్టయ్యారు. నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ పౌజ్ లో కూడా కొంతకాలం పనిచేశారు. 19 46 లో బ్రిటిష్ గవర్నర్ జనరల్ జిల్లాలో పర్యటించినప్పుడు బంగారుపాళ్యం, పుంగనూరు, జమీందార్ల ఆయనతోసంభాషించేందుకు ఆంగ్లం రాకపోవడంతో శివ శంకరయ్యే అనువాదకుడిగా వ్యవహరించారు. స్వాతంత్ర్యం వచ్చాక : మేల్ నర్స్ కోర్స్ చేసినందున దేశానికి సేవ కొనసాగించే ఉద్దేశంతో



శివశంకరయ్య ఆర్మీలో చేరారు. సిపాయి హోదాలో ఆర్మీ మెడికల్ కార్స్ లో నర్సింగ్ అసిస్టెంట్ చేరి 1961 వరకు పనిచేశారు. రిటైర్డ్ అయ్యాకపింఛన్ తీసుకోలేదు. స్వాతంత్ర్య సమరయోధుడిగా పింఛను వద్దన్నారు. 1963 లోనే తిరుపతి అవిలాల గ్రామంలో 5 ఎకరాల వ్యవసాయ భూమిని ప్రభుత్వం మంజూరు చేస్తే వద్దని రాసి చేశారు. ముగ్గురు కొడుకులు ఉన్న వారిపై ఆధారపడకుండా సేద్యం చేసుకుంటూ పశువులు మేపుకుంటూ శివ శంకరయ్య జీవిస్తున్నారు. గాంధీ వెంట వెళ్లారు. కలకత్తా జైల్లో చీకటి రోజులు గడిపారు. స్వాతంత్రం వచ్చాక సమరయోధుడిగా గుర్తింపును ప్రభుత్వం ఇచ్చిన పింఛను వ్యవసాయ భూమిని ఆర్మీలో పనిచేసిన కాలానికి జీతాన్ని దేశం కోసం వదులుకున్నారు. 112 ఏళ్ళు వయసులోనూ సేద్యం చేసుకుంటూ తన కాళ్లపై తాను బ్రతుకుతున్నారని శివ శంకరయ్య తెలిపారు. అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడువద్ద నుండి ఒక ప్రశంస పత్రం మంజూరు చేయాలని కోరారు. ఎందుకంటే దేశంలో రాష్ట్రంలో యువతీ యువకులకు ఆదర్శ జ్ఞాపకార్థంగా మంజూరు చేయాలని మిక్కిలి వినయ పూర్వకంగా కోరుచున్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న సప్త గోకులంలో శ్రీకృష్ణ భగవాన్ కి సప్త గోవులకు దేవస్థానం వేద పండితులు శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వణాధికారి ఎన్.వి ఎస్.ఎన్ మూర్తి డిప్యూటీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,గోశాల ఇన్చార్జ్ ధనపాల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## అక్కగారిపేటలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కగారిపేట గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఉదయం నుంచి శ్రీ కృష్ణా పరమాత్మతుడిని రంగు రంగు పూలలతో అలంకరణ చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.చిన్ని కృష్ణయ్యకు ప్రీతి కరమైన నెయ్యి,పాలు పెరుగును నైవేద్యంగా సమర్పించారు.అదేవిదంగా మధ్యాహ్నం గ్రామస్తులు భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు.సాయంత్రం భక్తులు ఉట్టి ఏర్పాటు చేసి ఉట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.చిన్నారుల రాద కృష్ణా వేష దారులు పలువురు ని ఆకట్టుకున్నాయి.

## ఎమ్మెల్యే నానిని కలిసి టీడీపీ మండలాధ్యక్షులు గాలి

**తొట్టంబేడు మేజర్‌న్యూస్ :** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని తిరుపతిలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తీర్థప్రసాదాలు అందించి, దుశ్యాలువులతో సన్మానించడం జరి గింది. అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మీరు మీ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తి గుడికి రావాలని తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆహ్వానించారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ గతంలో కూడా స్వా మివారు దర్శనంకి రావడం జరిగింది. గెలిచిన తరువాత వివిధ దేవాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకొన్నాను. త్వరలోనే వచ్చి శ్రీకాళహస్తీశ్వర స్వామివారు జ్ఞాన ప్రసూనాంబ సమేత ఆశీస్సులు తీసుకుంటాను. అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వేడాం క్రిష్ణయ్య, రంగం పేట మోహన్ బాబు కాలేజ్ కరస్పాండెంట్ తులసి నాయుడు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు విజయ భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.







# కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తగుంట తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యాసంస్థల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగురంగుల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. విద్యార్థులు ప్రదర్శన లు, సాంస్కృతిక కార్యక్రమాలు కట్టి పడేసాయి. ఉట్టి మహోత్సవాన్ని నయన మనోహరంగా, ఉల్లాసంగా నిర్వహించారు.పిల్లలు పెద్దసంఖ్య లో పాల్గొన్నారు.సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు గోపబాలుడు, గోపికమ్మల వేషధారణలతో అలరించారు. పాఠశాల డైరెక్టర్ తంబిరెడ్డి విజయలక్ష్మి ఉట్టి మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థులతో దగ్గరుండి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ముకుందా.. ముకుందా.. పలు శ్రీకృష్ణుని పాటలకు లయబద్ధంగా చిన్నారులు చేసిన నృత్యాలు, చేత వెన్న ముద్ద–చెంగల్వ పూదండ, బంగారు మొలత్రాడు– పట్టు దట్టి విద్యార్థులు ఆలపించిన పద్యాలు, గీతాలపనలు అలరించాయి. ఎక్కడ శ్రీకృష్ణుడు ఉంటాడో ఆ ప్రాంతమంతా ఆనందమయంతో, పిల్లపాపలతో కళకళలాడుతుందని విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రహంతుల్లా,మేనేజర్ ఆశా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయి బాబా ఆలయంలో 16వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారు నడుమ హోమం ఆరాధన కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం దాదాపు



500 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయలచెరువు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు అన్నదాన కార్యక్రమాన్ని బెంగళూరుకు చెందిన మాధవ రాజు నిర్వహించారు.

# నేడు మండల సర్వ సభ్య సమావేశం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మంగళ వారం ఉదయం 10:30 గంటలకు వెలుగు సమైక్య కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి తెలిపారు. ఈ సమావేశానికి గంగాధర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ థామస్, ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికతో హాజరుకావాలని ఆయన తెలిపారు. ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక ఇవ్వడం జరుగుతుంది అన్నారు.

# శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో కృత్తిక కృత్తిక ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లీ శ్వర స్వామి ఆలయంలో సోమవారం అభిషేక పూజలు చేశారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



# పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారిని గుర్తించండి...

## - కుప్పం నియోజకవర్గ బలిజ సంఘ నేతలు
## - ఏ సమస్య ఉన్నా రండి..
## ఎందుకు చేయరో చూస్తాం- గోపీనాథ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంలో సోమవారం బలిజల ఆత్మీయ సమావేశం జరిగింది. కుప్పం నియోజకవర్గంలో ఎలక్షన్ కు ముందు పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి పార్టీలోతగిన గుర్తింపు దొరకడంలేదని బలిజ సంఘం నేతలు పేర్కొన్నారు. కుప్పం నియోకవర్గంలో నాలుగు మండలాలలో బలిజలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ఏ పని కావాలన్నా ఎవరిని కలవాలో తెలియడం లేదని, ఎవరిని కలిసినా ఏమి పనులు జరగడం లేదని ..పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన టిడిపి బలిజ నాయకులు నిరాశ వ్యక్త పరిచారు.తాము ఐదేళ్లుగా అష్టకష్టాలు పడ్డామని, తమపై అక్రమ కేసులు బనాయించారని తమ గోడు వెళ్లబోసుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎక్కువ కేసులును వైసీపీ ప్రభుత్వం బలిజల పైనే పెట్టారన్నారు. కుప్పంలో బలిజలుకు ఉన్న ఓటు బ్యాంకులో 90% ఓటింగ్ చంద్రబాబు కు బలిజలు వేపించమన్నారు.రూరల్ మండలాలో ఒక కమిటీ నీ ఏర్పాటు చేసి బలిజలు జీవన ప్రయాణాలు, స్థితి గతులు గురించి పూర్తి సమాచారం స్వీకరించడం జరుగుతుందన్నారు.బలిజలు



అందరూ ఒక్కే మాట మీద కలిసి కట్టుగా ఒక్కే అజెండాతో బలిజులు భవిష్యత్ ప్రణాళికను తెలుపుతామన్నారు.త్వరలో బలిజలు సమస్యల పరిష్కారం కోసం నూతన ఆఫీస్ ను కుప్పంలో ప్రారంభించడం జరుగుతుంది అన్నారు.త్వరలో అందరూ కలిసి ఐక్యమత్యంగా తమ అధినేత నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి కలవడం జరుగుతుంది అన్నారు.చివరిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన కుప్పం టీడీపి ఇన్చార్జి పి.ఎస్.మునిరత్నం అన్ని విధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, శివ శంకర్, ప్రభాకర్, వెంకటరమణ బాబు, ఆర్.ఆర్. రవి, సోముశేఖర్, డి.కెపల్లి మణి, బలరాం, మంజునాథ్, ఉమాపతి, రాజేంద్ర, జలపతి, కిరణ్, కంగుంది మంజునాథ్, రాజేంద్ర, అనసూయమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సేవ "మానవత" లక్ష్యం

**తిరుపతి మేజర్‌న్యూస్ :** సమాజానికి సేవ చేయడమే మానవత లక్ష్యమని ఆ సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి అన్నారు. రాయలసీమ విద్య సంస్థలో 'మానవత' సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న సామాజికవేత్త సైకం జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ కష్టాలలో ఉన్న సాటి మానవునికి సహాయం చేయడం మానవతా ధర్మమన్నారు. మానవసేవయే మాధవ సేవ అని మానవత సంస్థ చేస్తున్న సేవలు చాలా పవిత్రమైనవని, దైవికమైనవని కొనియాడారు. ఈ సందర్భంగా మానవత సంస్థకు 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. సేవ చేసేందుకు తాను సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆర్టీసీ ఆర్ఎం చెంగల్ రెడ్డి మాట్లాడుతూ మానవులు సంబంధ బాంధవ్యాలు పెంచుకోవాలన్నారు. వరద రాజ నగర్ షటిల్ బ్యాట్మెంటన్ సభ్యులు మానవత తిరుపతి శాఖకు ఫ్రీజర్ ను బహుకరిస్తామని ప్రకటించారు. 122వ మానవతా శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ సీనియర్లు రామాంజనేయులు రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, జయరాం గంగిరెడ్డి, శివ గంగిరెడ్డి, మంజునాథ్, సుమతి రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు. మానవత సేవలు పొందేందుకు ఉచితంగా శాంతి రథాన్ని బాడీ ఫ్రీజర్ లను అందుకునేందుకు సెల్ నెంబర్ 9441449525, 62 814 33397 లను సంప్రదించాలని కోరారు.





# మీరు మారాలి ... మీ .. ప్రవర్తనలో మార్పు రావాలి' : డిఎస్ .పి. చెంచు బాబు

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్ :** స్థానిక మున్సి పాలటి పరిదిలోన సూళ్లూరు 'నాగరాజ పురం ప్రాంతాల్లో నాయుడు పేట డి.ఎస్పి చెంచు బాబు ఆధ్వర్యంలో సూళ్లూరు పేట నియోజిక వర్గం లోని సిఐ ' మురళి క్రిష్ట నాయుడు పేట రూరల్ సిఐ సంగమేశ్వర్ రావు ఎస్సై లు బ్రహ్మానాయుడు కాఠన్ చర్చ్ నిర్వహించారు ఇందులో భాగంగా గంజాయి విక్రయాలపై ఆరాతీశారు గంజాయి విక్రయాలు చేపడితే పోలీస్ పౌవర్ ఎంటో రుచి చూపిస్తాం అని హెచ్చ రించారు. గంజాయి కి అలవాటు పడ్డ యువత చెడిపోవడమే కాకుండ పలు నేరాలకు పాల్పడుతూ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు . అనంతరం పోలీస్ బలగంతో ప్రతి గల్లీ తిరిగి వాహనాలు తన ఖీ చేశారు సరైన పత్రాలు లేని వాహనాలను స్టేషన్ కు తరలించారు అదే విధంగ నాలుగు కూడల మధ్యలో రౌడి చీటర్లు 'గంజాయి విక్రయాలు చేసి పట్టు బడి పలు కేసుల్లో ఉన్న వారితో మీరు మారాలి మీ. ప్రవర్తనలో మార్పు రావాలి కొత్త వ్యక్తులు వచ్చి నపుడు పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడ ' దొరవారి సత్రం 'సూళ్లూరు పేట ' నాయుడు పేట శ్రీహరి కోట ఓజలి 'పిల్లకూరు ఎసైలు 'ఎ 'స్సైలు పోలీసుల పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మత్స్యకారుడు మృతి



**వాకాడు మేజర్‌న్యూస్ :** మండలం తూపిలిపాలెం సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో సోమవారం తూపిలిపాళెం గ్రామానికి చెందిన తులసింగారి పుల్లయ్య(37) అనే మత్స్యకారుడు మృతి చెందారు. వాకాడు పోలీసుల వివరాల మేరకు తూపిలిపాళెం గ్రామానికి చెందిన తులసంగారి పుల్లయ్య(37) అనే మత్స్యకారుడు తన కుమారుడికి సదరన్ సర్టిఫికేట్ కొరకు నెల్లూరు వెళ్లి తిరిగి స్వగ్రామమైన తూపిలిపాళెం గ్రామానికి వస్తున్నారు.ఈ క్రమంలో కోట మండలం గూడలి గ్రామానికి చెందిన ఇద్దరు తూపిలిపాళెం బీచ్ కు వచ్చి తిరిగి తిరిగి మోటారు బైక్ పై వెళుతున్న సమయంలో తూపిలిపాళెం –అందలమాల గ్రామాల మధ్యలో ఎదురుగా వస్తున్న పుల్లయ్య బైక్ ను బలంగా ఢీ కొట్టడంతో పుల్లయ్య అక్కడకక్కడే మృతి చెందారు. ఇవతల బైక్ లో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు తగిలాయి. సమాచారం అందుకున్న వాకాడు ఎస్సై నాగబాబు సంఘటన స్థలంలో పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు . మృతుడికి భార్య నిర్మల, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యం అవుతుందని డి యస్ డి ఒ బాలాజీ తెలిపారు చిత్తూరు జాతీయ క్రీడా దినోత్సవ%శీ%ను పురస్కరించుకొని సోమవారం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, చిత్తూరు డి ,యస్,డి ,ఒ ఎ. బాలాజి ఆధ్వర్యంలో చిత్తూరు టౌన్ లోని వసతి గృహాల విద్యార్థుల చేత ఫిట్ ఇండియా ప్లేడ్జ్" బి.ఆర్ . అంబేద్కర్ గురుకులం,చిత్తూరు, ఏపీ బీసీ వెల్ఫేర్ హస్టల్, సంజయ్ గాంధీ నగర్, చిత్తూరు బాలురు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుడి యస్ డి ఒ బాలాజి లం ఐటిఐ దగ్గర చిత్తూరు బాలికలు విద్యార్ధిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

## శ్రీ శక్తి పీఠంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మండలంలోని రాయలచెరువు కట్ట సమీపాన వెలసి ఉన్న శ్రీ శక్తి పీఠము నందు శ్రీకృష్ణాష్టమి, మాస కాలభైరవ వాష్టమి, కాళికష్టమి, కృత్తిక నక్షత్రము అన్ని కలిసి రావడంతో దేవి దేవతలకు విశేష పూజాధికాలు శక్తి పీఠంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ కాలభైరవ హెూమం సంతాన గోపాలస్వామి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు నిత్యం అన్నదానం ఘనంగా నిర్వహించారు. శ్రీ శక్తి పీఠము నిర్వాహకులు దేవి దేవతలకు సమర్పించిన వివిధ రకాల ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం వ్యవస్థాపకులు కార్య నిర్వాహకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరమాల అరుంధతివాడలో వైభవంగా మాతమ్మ తిరణాలు

### ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ



**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని మిట్టకండ్రిగ పంచాయతీ, పరమాల అరుంధతివాడలో మాతమ్మ తిరుణాలు గ్రామ ప్రజలు బుధవారం వేడుకగా నిర్వహించారు. తిరుణాలు సందర్భంగా శ్రీ ప్రతాప్ స్వామీజీ ఊరేగింపుగా మాతమ్మ ఆలయానికి చేరుకున్నారు. గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులతో, యువత టపాకాయలు కలుస్తూ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా తరలివచ్చిన ప్రజలకు ఆశీర్వాదంచేస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో చుట్టూ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లనీళ్ల పల్లికి విచ్చేసిన చల్లాబాబు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలం లోని గడ్డంవారి పల్లి గ్రామపంచాయతీ తెల్లనీళ్ళపల్లికి తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజక వర్గఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబు) విచ్చేశారు. పుంగనూరులో ఒక కార్యక్రమానికి హాజరై తిరుగుప్రయాణం లో చౌడేపల్లి తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వలరమేష్ రెడ్డి (చిట్టి) ని కలసి మండలం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నాగరాజ రెడ్డి, గిరిరాజు,పవన్,పరమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంజీఎం అధినేత గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎంజీఎం గ్రూపు సంస్థలు అధినేత గుడ్లూరు మల్లికార్జున నాయుడు జన్మదినం సోమవారం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినం శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగమ నాయుడు పల్లి యువత కొప్పుల రత్న శేఖర్ ఎక్స్ ఎంపిటిసి గంధం సురేష్, గంధం హరిప్రసాద్, కొప్పుల మహేష్, కొప్పుల సతీష్, కొప్పుల రమేష్, గంధం అరవింద్, గంధం హరీష్, కోకిల వంశి, కోకిల మధుతదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ జన్మదిన వేడుకలలో లింగ నాయుడు పల్లి యూత్

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిపాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తనదైన శైలిలో శ్రీకాళహస్తి నియోజకవర్గంని అభివృద్ధి బాటలో నడుపుతున్నారు. అని శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకులు శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయంలో పత్రిక విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 65 రోజుల పాలనపై చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, సుబ్బా రెడ్డి, కంఠా రమేష్, మిన్నల్ రవి శ్రీకాళహస్తిలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజల స్వేచ్ఛ కోసం ఫ్రెండ్లీ పోలిసింగ్ వ్యవస్థను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గెలిచిన వారం రోజులలో శ్రీకాళహస్తి దేవస్థానన్ని ప్రక్షాళన చేసి గుడి ఆదాయం పెంచారన్నారు. గత వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో దేవస్థానంలో వస్తున్న ఆదాయం కంటే 1.2 కోట్లు ఎక్కువ వచ్చేలా చేయండి జరిగిందని తెలిపారు. రాజీవ్ నగర్ లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, కబ్జాకు గురైన స్థలాలను నిజమైన లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బీసీ, గర్ల్స్, ప్రభుత్వ హస్టల్స్ ను పరిశీలించి రెండు నెలల్లోనే వాటిని అభివృద్ధి చేయడం తో విద్యార్థులు వారి తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి మున్సిపలిటీలో డ్రైనేజీ సిల్ట్ తొలగించకపోవడం తో వర్షపు నీరు రోడ్లు, ఇంట్లో కి వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు, దానికోసం ఎమ్మెల్యే 50 లక్షల రూపాయలతో సిల్ట్ క్లీనింగ్ చేయి%శీ%చారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానం తో ప్రజలకు ఉచిత ఇసుక దొరుకుతుంది, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభించిందని తెలిపారు. శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేసి ప్రజలు వ్యాపారాలు స్వచ్ఛంగా వారి వ్యాపారాలు చేసుకునే విధంగా శాంతి భద్రతలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య నాయుడు,విజయ్ కుమార్,సుబ్బారెడ్డి, కంఠ రమేష్, మిన్నల్ రవి, గాదిపాకుల గోపి, సుబ్రహ్మణ్యం నాయుడు, గుత్త విజయ్, అర్ముగాం, కిట్టు, కాద్దర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే థామస్‌పై అసత్య ప్రచారాలు చేస్తే సహించం

### - గురుసాల కిషన్ చంద్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** :జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల శ్రీరంగరాజపురం లో ఓ సమావేశం లో ఎమ్మెల్యేథామస్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కొందరు అవినీతికి పాల్పడుతూ,మరికొందరు సమయపాలన లేకుండా నిర్లక్ష్యం తో పనిచేస్తే తీరు మార్చుకోవాలని మాట్లాడినమాటలని కొందరు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని అది మానుకోవాలని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో గ్రామీణ రోడ్లు కు కోట్లాది రూపాయలకు ప్రతిపాదనలు పంపారని అన్నారు.అలాగే ముఖ్యమైన టిడిపి నాయకులు ఆహ్వానాలు కు ఎమ్మెల్యే హాజరు కావడం లేదని వస్తున్న వదంతులు అవాస్తవమని అన్నారు.తిరుపతి లో తన ఇంటి గృహప్రవేశం కు ఎమ్మెల్యే థామస్ రావాల్సిఉండగా అత్యవసర పనుల్లో భాగంగా హాజరు కాలేకపోతున్నట్లు ముందస్తుగా చెప్పడం జరిగిందని చెప్పారు.ఎమ్మెల్యే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తారని అన్నారు.వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చాణిక్య , సుధాకర్ మరియు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ముసలిపేడు ఎరుకల కులస్తులు భూముల జోలికొస్తే ఊరుకోం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి హెచ్చరిక



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలం ముసలిపేడు గ్రామ ఎరుకల కులస్తులకు చెందిన 8 ఎకరాల సాగు భూములు అదే మండలానికి చెందిన కొంతమంది భూకబ్జాదారులు కబ్జా చేస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి హెచ్చరించారు. సోమవారం ముసలిపేడు దగ్గరలో ఉన్న మామిడి తోటలో ఆక్రమణకు గురైన భూమి పరిశీలన కార్యక్రమాన్ని సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో దళిత గిరిజనులకు భూమి లేకుండా చేయడానికి గ్రామ పెత్తందారులు అగ్రకుల అహంకారులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయడం దారుణం అన్నారు అందులో భాగంగానే ముసలిపేడు గ్రామపంచాయతీ గ్రామ లెక్క దాఖలా సర్వే నంబర్ 398/ ఏ బి సి డి , 2 కు చెందిన ఎనిమిది ఎకరాల వ్యవసాయ సాగు భూములలో గత నాలుగు ఏళ్ళ క్రితం నుండి మామిడి చెట్లు పెంచి వారి అనుభవంలో ఉండగా అదే ప్రాంతానికి చెందిన సుదర్శన్ రెడ్డి పుట్టారెడ్డి లు రెవెన్యూ అధికారుల ను తమ చెప్పు చేతల్లో ఉంచుకొని పెద్ద మొత్తాలలో ఆర్థికంగా అవినీతికి పాల్పడేటట్లు చేసి దాస సుబ్బమ్మ దాస కాంతమ్మ మేనర్ గుత్తి నాగమ్మ జయమ్మల భూములను వారి పేరున ఆన్లైన్లో రికార్డులు చేయించుకోవడం ఎంత దుర్మార్గమైన ఆలోచన చూస్తుంటేనే బాధేస్తున్నది అసలు రెవెన్యూ అధికారులు బాగా బలిసిన దొరలకి అండగా ఉంటున్నారా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదల భూములను వారి ఆత్మగౌరవాలను రక్షించడానికి ఉన్నారా అర్థం కాని పరిస్థితులలో ఏర్పాటు మండలం భూముల దందాలు చూస్తుంటే అర్థమవుతుందన్నారు తక్షణమే తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించి ఈ భూములను అదే ఎరుకల కులస్తులకు తిరిగి అప్పగించడానికి వారి భూముల్లో తప్పుడు రికార్డులను సృష్టించిన సుదర్శన్ రెడ్డి. పుట్టా రెడ్డి లను ల్యాండ్ గ్రాపింగ్ కింద అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పార్టీ ఎరుకల కులస్తుల భూములను ఎరుకల కులస్తులకు చెందే అంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ భూములు పరిశీలించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కె రాధాకృష్ణ , నియోజక వర్గ కార్యదర్శి జనమాల గురవయ్య , రూరల్ మండల కార్యదర్శి మించల శివ కుమార్ , మణి , రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ రహిత గణపతిని పూజిద్దాం

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్యావరణ రహిత మట్టి గణపతి విగ్రహాలను నెలకొల్పి సాంప్రదాయబద్ధ పూజలు నిర్వహిద్దామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించడం జనసేన, దీనికి జనసైనికులతో పాటు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక సాగర్లో నిమజ్జన ఏర్పాట్లును పోలీస్, కార్పొరేషన్, వినాయక నిమజ్జన కమిటీ ప్రతినిధులతో కలిసి సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. నిమజ్జనం నిర్వహించే కుంటలో నీటిని ట్రయల్ రన్‌ను నిర్వహించి, కుంటను పూర్తిస్థాయిలో నీటితో నింపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నిమజ్జనంకు సాగర్‌కు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వరుసక్రమంలో నిమజ్జనానికి వాహనాలను అనుమతించాలని పోలీసులకు సూచించారు. వినాయక మండపాలకు తగిన భద్రత కల్పించాలని, నిర్దిష్ఠ సమయంలో విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని కోరారు. కమిటీ చూసిన మేరకు విగ్రహాలు తరలించే వాహనాలు పాడైతే ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా టోయింగ్ వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. సాగర్ ప్రధానద్వారం పరిసర ప్రాంతాలను వినాయకుని ప్రతిమలు ప్రతిభింబిచేలా శోభయమానంగా సుందరంగా విద్యుత్ అలంకరణ చేపట్టాలని సూచించారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పక్కగా చేసేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, మూడు రోజులు ముందుగానే కుంటను నీటితో నింపాలని ఆదేశించారు. సాగర్ చుట్టు పక్కల అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు బాగా చేయాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని వినాయక చవితి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డీఈలు విజయకుమార్ రెడ్డి, నరేంద్ర, డిఎస్పీలు వెంకటనారా యణ, రామకృష్ణ, సిఐ రామ్ కిషోర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డీసీపీ శ్రీనివాసులు రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ,వూకా విజయ్ కుమార్, గుండాల గోపినాథ్, కరాటే శ్రీనివాస్, నవీన్, ఎస్వీఎం వెంకటేష్ జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బాబ్జీ, మునస్వామి, సుధాకర్, టిడిపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య వెంకటరత్నం పాల్గొన్నారు.

# 22 కేజీల గంజాయి స్వాధీనం.. ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా, చేయాలని సంకల్పించిన మొదటి 100 రోజులలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తిరుపతిని డ్రగ్ రహిత టెంపుల్ సిటీగా చేయవలెనని సంకల్పంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు అలిపిరి పోలీస్ స్టేషన్‌లో కేసు వివరాలను తిరుపతి డిఎస్పి వెంకట నారాయణ వెల్లడించారు. ఏ.పట్టాభి గుణశేఖర్(20) తండ్రి పి.రఘునాదయ్య, యర్రాతివారిపల్లి, కొండా మునిభరణి,(20) తండ్రి కె.మునెయ్య, మన్నసముద్రం



గ్రామం ఈ ఇద్దరు వ్యక్తులు ఈనెల 25 సాయంత్రం 4 గంటల సమయంలో అలిపిరి పోలీసు స్టేషన్ సిఐ పిఎస్వి రామ కిశోర్ తన సిబ్బందితో తిరుపతి కే.టి.రోడ్డు, టేబుల్-9, హోటల్ వద్ద వెళ్ళుతుండగా హోటల్ ఎదురుగా అనుమానాస్పదంగా కనపడిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని సోదా చేయగా, గుణశేఖర్ వద్ద నల్లని గుడ్డల బ్యాగులో 12కేజీలు, మునిభరణి వద్ద తెల్లని యూరియా ప్లాస్టిక్ గోతములో 10కేజీలు గంజాయి లభ్యమైందన్నారు. వెంటనే గంజాయిని సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ముద్దాయిలు యశోదా నగర్ నందు ఉన్న గుణశేఖర్ రూములో ఈ గంజాయిని దాచుకుని, చిన్నచిన్న పోట్లాలుకట్టి, తిరుపతి పట్టణంలో కావలసిన వారికి అమ్ముతున్నట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. ఈ ఇద్దరు ముద్దాయిలు గంజాయిని, ఎక్కడ నుండి తెస్తున్నది, ఎవరికి ఇస్తున్నది వంటి వివరాలపై దర్యాప్తు జరుగుతున్నది. త్వరలో వెల్లడిస్తాము. గతంలో కొండా ముని భరణిపై, తిరుపతి వెస్ట్ స్టేషన్ నందు 3 గంజాయి కేసులు ఉన్నాయన్నారు. పై వారిని అరెస్టు చేయుటలో విశేష ప్రతిభ కనబరిచిన తిరుపతి డిఎస్పివెంకట నారాయణ, అలిపిరి సిఐ పిఎస్వి రామ కిశోర్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లా ప్రజలకు మారకద్రవ్యాల పైన ఎలాంటి సమాచారం తెలిసినా, తిరుపతి 8099999977, 100కు ఫోన్ చేసి తెలపాలన్నారు. సమాచారం తెలిపిన వ్యక్తుల వివరాలు, గోప్యంగా ఉంచుతామన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# ఘనంగా ఎగ్జిబిషన్ ప్రారంభం



**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తిరుపతి నగరంలో భారీ ఎత్తున ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్నట్లు ఇందులో చేనేత ఇతర చేతివృత్తులకు సంబంధించిన అనేక రకాలైన వరుస సముదాయంతో ఈ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్నట్లు అభ్యుదయ డ్వాక్రా స్టేట్ మహిళా నాయకురాలు కోటా దేవకీదేవి తెలిపారు. తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్‌పాఠశాల మైదానంలో ఈ ఎగ్జిబిషన్ ఆమె ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలు అన్ని రంగాలతో పాటు ఆర్థికంగా కూడా విజయవంతంగా ముందుకు సాగాలని సదుద్దేశంతో ఎన్నో పథకాలను మహిళలు కోసం పెడుతున్నారని ఇందులో భాగంగానే తాను గత ఆరు సంవత్సరాలుగా ఈ ఎగ్జిబిషన్లో ప్రారంభించి బడుగు బలహీన వర్గ ప్రజలకే కాక వితంతుమహిళలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూతనిస్తూ ఈ ఎగ్జిబిషన్ ఒక ప్లాట్‌ఫారంగా చేతివృత్తుల వారికి దోహదపడుతుందన్నారు.ఇందులో కలంకారిశారీస్, డ్రెస్సెస్, ఉప్పాడ పట్టు శారీస్, గుజరాత్‌వర్కర్ శారీస్, లక్నో నైటీస్, జైపూర్ టాప్స్ బెంగాలీ కాటన్ శారీస్, గృహపరికరాలు హిందీ ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తున్నామని, పట్టణ పరిధిలో ఈ ఎగ్జిబిషన్‌లో వస్తువులు కొనుగోలు చేసి చేతివృత్తుల వారికి చేయూతనివ్వాలన్నారు. ఇందులో పిల్లలు ఆడుకోవడానికి రంగుల రాట్నం వివిధ ఆటల సముదాయం కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



# ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసిన ఘనత జగన్ దే

## అభివృద్ధి పేరుతో దోచుకున్న పనులకు లెక్కలేవి.?
## టీడీఆర్ బాండ్లు పేరుతో వేలకోట్లు దోపిడి
## మీడియా సమావేశంలో మంత్రి నారాయణ



**తిరుపతి, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిలో అన్ని గందరగోళంగా ఉన్నాయని, అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసిన ఘనత జగన్‌కి దక్కుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటసారి జిల్లాకు విచ్చేసిన మంత్రి పొంగూరు నారాయణ సోమవారం తుడా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నానితో కలసి మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపనులలో అన్ని అవకతవకలని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో దోచుకున్నవే తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. జరిగిన పనుల్లో ఒక్కదానికి లెక్కలు సరిగా లేవని మండిపడ్డారు. రాష్ట్రంలో నాలుగైదు కార్పొరేషన్లో మూడు నాలుగు కోట్లు జీతాలు ఇస్తుంటే తిరుపతి కార్పొరేషన్‌లోన్ 15 కోట్ల రూపాయలు జీతాలకు వినియోగించడమేంటని అధికారులను ప్రశ్నించారు. ఆరు నెలలకు ఒకసారి కేంద్రం ఇచ్చే నిధుల్లో సరైన లెక్కలు లేవని, గత ప్రభుత్వంలో 454 కోట్లు నిధులు పక్కదారి పట్టాయని ఆరోపించారు. ఎస్సి, ఎస్టిల అభివృద్ధికి టిడిపి హయాంలో 754కోట్లు కేటాయిస్తే వైసిపి హయాంలో ఒక్క రూపాయి కూడా కేటాయింపులు లేవన్నారు. 2014-19లో టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తిరిగి చేయాలంటే కాస్త సమయం కావాలన్నారు. ప్రజలు అర్థం చేసుకోవాలి. సుదీర్ఘ అనుభవం కలిగిన సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని స్పష్టం చేశారు. సెప్టెంబర్ చివరికల్లా రోడ్ల కోసం స్థలాలు కేటాయించిన వారికి టిడిఆర్ బ్రాండ్లను అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, కమిషనర్ నారపరెడ్డి మౌర్య పాల్గొన్నారు.


